# CAREER GUIDANCE - G CELL OPENING (2022 - 2023)

## విదేశీ విద్యపై అవగాహనకు 'జి-సెల్'







● గవర్నమెంట్ సిటీ కళాశాలలో ఏర్పాటు

**వేద న్యూస్, చార్మినార్:**

విదేశాలలో ఉన్నత విద్య చదువుకుని ఉద్యోగాలు పొందాలనుకుంటున్న డిగ్రీ విద్యార్థులకు కూడా ఎన్నో అవకాశాలున్నాయని గ్లోబల్ ఎడ్యుకేషన్ కెరీర్స్ ఫోరమ్ వ్యవస్థాపకులు విజయన్ నాయర్ అన్నారు. హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజీ కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సరైన అవగాహనతో ప్రయత్నిస్తే తమ ఆకాంక్షను నెరవేర్చుకోవచ్చని చెప్పారు. విదేశీ విశ్వ విద్యాలయాలలో కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులే కాక, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు కూడా అర్హులేనని పేర్కొన్నారు. వారికి అందుకు తగిన కోర్సులు, విశ్వ విద్యాలయాలు, ఫీజులు తదితర సమాచారంతో పాటు, అర్హతా పరీక్షలకు అవసరమైన తర్ఫీదు కూడా తమ సంస్థ అందిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు తమ సంస్థ కార్యాలయంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న తాము సిటీ కాలేజీలో ప్రారంభించిన జి-సెల్ ద్వారా అవగాహన కల్పిస్తామని వివరించారు. తమ ఫోరమ్ కి చైర్మన్ గా ఉన్న కమిషనర్ నవీన్ మిత్తల్ తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తినందిస్తారని వెల్లడించారు. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ్ దత్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని డా.పద్మా అనూరాధ సమన్వయం చేశారు. గత సంవత్సరం తమ కాలేజీలో నిర్వహించిన అవగాహన సదస్సుల వల్ల 40 మంది విద్యార్థులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలలో ఉన్నత విద్యకోసం వెళ్లారని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం ఇప్పటికే 84 మంది విద్యార్థులు తగిన అర్హతా పరీక్షలు పాసై లెటర్ ఆఫ్ రికమండేషన్లు కూడా తీసుకున్నారని డా.అనూరాధ తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన జి-సెల్‌లో తొలిరోజు కొందరు విద్యార్థులు ముఖాముఖీలో విదేశీ విశ్వవిద్యాలయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి లక్ష్మీ నారాయణ, కవితా అస్థానా, చిన్ని కృష్ణ, డా.నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్ 06 May 2023 - Page 4

సాక్షి

## విదేశీ విద్యపై అవగాహనకు సిటీ కళాశాలలో జీ-సెల్

చార్మినార్: విదేశాలల్లో ఉన్నత విద్యను చదువుకొని ఉద్యోగాలు పొందాలనుకుంటున్న డిగ్రీ విద్యార్థులకు కూడా ఎన్నో అవకాశాలున్నాయని సరైన అవగాహనతో ప్రయత్నిస్తే తమ ఆకాంక్షను నేరవేర్చుకోవచ్చని గ్లోబల్ ఎడ్యుకేషనల్ కేరియర్స్ ఫొరం వ్యవస్థాపకుడు విజయన్ నాయక్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కేరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విదేశీ విశ్వ విద్యాలయాల్లో కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులే కాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు కూడా అర్హులేనని.. కానీ తమకు తగిన కోర్సులు, విశ్వ విద్యాలయాలు, ఫీజులు తదితర సమాచారంతో పాటు అర్హత పరీక్షలకు అవసరమైన తర్ఫీదు కూడా తమ సంస్థ అందిస్తుందన్నారు. ఇప్పటి వరకు తమ సంస్థ కార్యాలయంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న తాము ఈరోజు నుంచి సిటీ కళాశాలలో ప్రారంభించిన జీ-సెల్ ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. తమ ఫోరంకి చైర్మన్‌గా ఉన్న కమిషనర్ నవీన్ మిట్టల్ తమకు ఎల్లప్పుడు స్ఫూర్తినందిస్తారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని డాక్టర్ పద్మా అనురాధ సమన్వయం చేశారు. గత సంవత్సరం తమ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులతో 40 మంది విద్యార్థులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలల్లో ఉన్నత విద్య కోసం వెళ్లారని.. ఈ సంతవ్సరం ఇప్పటి వరకు 84 మంది విద్యార్థులు తగిన అర్హత పరీక్షలు పాసై లేటర్ ఆఫ్ రికమండేషన్‌లు కూడా తీసుకున్నారని డాక్టర్ అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫొరం కార్యదర్శి లక్ష్మీనారాయణ, కవితా అస్థానా, డాక్టర్ చిన్ని కృష్ణ, డాక్టర్ నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

Date: 06/05/2023, Edition: Hyderabad(Charminar), Page: 13
Source : https://epaper.sakshi.com/

5 హైదరాబాద్- మేడ్చల్ మల్కాజిగిరి
శనివారం 06.05.2023




## విదేశీ విద్యపై అవగాహన కోసం సిటీ కళాశాలలో జి-సెల్..

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

విదేశాల్లో ఉన్నత విద్య చదువుకుని ఉద్యోగాలు పొందాలనుకుంటున్న డిగ్రీ విద్యార్థులకు కూడా ఎన్నో అవకాశాలున్నాయనీ, సరైన అవగాహనతో ప్రయత్నిస్తే తమ ఆకాంక్షను నెరవేర్చుకోవచ్చని గ్లోబల్ ఎడ్యుకేషన్ కెరీర్స్ ఫోరమ్ వ్యవస్థాపకులు విజయన్ నాయర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విదేశీ విశ్వ విద్యాలయాల్లో కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులే కాక, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు కూడా అర్హులేననీ, కానీ తమకు తగిన కోర్సులు, విశ్వ విద్యాలయాలు, ఫీజులు తదితర సమాచారంతో పాటు, అర్హతా పరీక్షలకు అవసరమైన తర్ఫీదు కూడా తమ సంస్థ అందిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు తమ సంస్థ కార్యాలయంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న తాము నేటి నుంచి సిటీ కళాశాలలో ప్రారంభించిన జి-సెల్ ద్వారా అవగాహన కల్పిస్తామని అన్నారు. తమ ఫోరమ్‌కి చైర్మన్‌గా ఉన్న కమిషనర్ నవీన్ మిట్టల్ తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తినందిస్తారని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని డాక్టర్.పద్మా అనూరాధ సమన్వయం చేశారు. గతేడాది తమ కళాశాలలో నిర్వహించిన అవగాహననా సదస్సులతో 40 మంది విద్యార్థులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లారనీ, ఈ ఏడాది ఇప్పటికే 84 మంది విద్యార్థులు తగిన అర్హతా పరీక్షలు పాసై లెటర్ ఆఫ్ రికమండేషన్లు కూడా తీసుకున్నారని డాక్టర్.అనూరాధ తెలిపారు. ప్రారంభమైన జి-సెల్‌లో తొలిరోజు కొందరు విద్యార్థులు ముఖాముఖీ విదేశీ విశ్వవిద్యాలయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి లక్ష్మీ నారాయణ, కవితా ఆస్థానా, డాక్టర్.చిన్ని కృష్ణ డాక్టర్.నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

Date: 06/05/2023, Edition: HYDERABAD, Page: 5
Source : https://epaper.navatelangana.com/

# సిటీ కళాశాలలో జి-సెల్





**దిశ, చార్మినార్ :** సరైన అవగాహనతో ప్రయత్నిస్తే ఆకాంక్షను నెరవేర్చుకోవచ్చని గ్లోబల్ ఎడ్యుకేషన్ కెరీర్స్ ఫోరమ్ వ్యవస్థాపకులు విజయన్ నాయర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం నుంచి సిటీ కళాశాలలో జి-సెల్ ద్వారా అవగాహన కల్పిస్తామని అన్నారు. తమ ఫోరమ్‌కు చైర్మన్‌గా ఉన్న కమిషనర్ నవీన్ మిట్టల్ ఎల్లప్పుడూ స్ఫూర్తినందిస్తారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ్ దత్ శుక్లా, డా.పద్మా అనూరాధ, ఫోరం కార్యదర్శి లక్ష్మీనారాయణ, కవితా ఆస్థానా, డా.చిన్ని కృష్ణ, డా.నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

Sat, 06 May 2023
https://epaper.dishadaily.com/c/72350895

# విదేశీ విద్యకు అవగాహన పొందాలి

చార్మినార్, మే 5 : విదేశాల్లో ఉన్నత విద్య చదువుకుని ఉద్యోగాలు పొందాలనుకుంటున్న డిగ్రీ విద్యార్థులకు సైతం ఎన్నో అవకాశాలు ఉన్నాయని గ్లోబల్ ఎడ్యుకేషన్ కెరీర్స్ ఫోరమ్ వ్యవస్థాపకుడు విజయన్ నాయర్ తెలిపారు. సిటీ కాలేజీలో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులకు పలు అంశాల్లో మార్గనిర్దేశం చేశారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించడానికి ప్రయత్నించే విద్యార్థులు పూర్తి అవగాహన పొందుతూ సరైన మార్గంలో ప్రయత్నిస్తే ఉద్యోగ అవకాశాలు సైతం వెతుక్కుంటూ వస్తాయని ఆయన తెలిపారు. విదేశీ విశ్వ విద్యాలయాల్లో కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులతోపాటు ఇతర అంశాల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు సైతం అవకాశం ఉంటుందన్నారు. తగిన కోర్సులు, ఫీజులు, విశ్వ విద్యాలయాలు తదితర అంశాలను విద్యార్థులు గుర్తించి సమాచారాన్ని సేకరించాలని కోరారు. అవగాహన లేకుండా ప్రయత్నిస్తే వ్యవప్రయాసలతోపాటు నష్టాలను సైతం చవిచూడాల్సి వస్తుందన్నారు. విశ్వ విద్యాలయాలు నిర్వహించే అర్హత పరీక్షలకు అవసరమైన శిక్షణ పొందాల్సి ఉంటుందన్నారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినప్పుడే విదేశీ విద్యాలయాల్లో అభ్యసించడానికి తొలిమెట్టుగా గుర్తించాలన్నారు. సిటీ కాలేజీలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సు వల్ల పూర్తి అవగాహన పొందిన సుమారు 40 మంది విద్యార్థులు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ వంటి దేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్లినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా తెలిపారు. ఈ సంవత్సరం సైతం 84 మంది విద్యార్థులు తగిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి లెటర్ ఆఫ్ రికమండేషన్ కూడా పొందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మా అనురాధ, లక్ష్మీనారాయణ, కవితా ఆస్థానా, చిన్ని కృష్ణ, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.